
బృందావన్ కాలనీలోని జేజీఆర్ స్కూల్ విద్యార్థులు


హబ్సిగూడ అకడమిక్ హైట్స్‌లో..


మేడిపల్లి సరస్వతి స్కూల్‌లో..


ఉప్పల్ మినీ శిల్పారామంలో..

ఘనంగా బాలల దినోత్సవం

భారత మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం జోన్ వ్యాప్తంగా బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.


శ్రీ నికేతన్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు..


వెంకటాపురం ప్రభుత్వ పాఠశాలలో..


ఎల్లారెడ్డిగూడ అనురాగ్ స్కూల్‌లో..


హెలెన్ కెల్లెర్ ఇన్‌స్టిట్యూట్‌లో..


గ్రీన్‌లాఫ్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌లో..


అల్వాల్ త్రివేణి పాఠశాలలో..


చిన్న కందిగూడ ప్రాథమిక పాఠశాలలో..


ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో..


విద్యార్థులకు బహుమతుల ప్రదానం..


కాప్రా విజయ స్కూల్‌లో..

అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ సూర్యానగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూర్యానగర్ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. జలమండలి అధికారులు నిత్యం పనులను పరిశీలించాలని సూచించారు. సూర్యానగర్ కార్యదర్శి ప్రసాద్, కాలనీ ప్రతినిధులు మూర్తి, దీక్షిత్, రత్నం, కాంగ్రెస్ నేతలు దేవిరెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి అలుగుల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన


హబ్సిగూడ సర్వేలో పాల్గొన్న డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక

ఉప్పల్: హబ్సిగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీలో 'మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బ్ డెవలప్ డిప్యూటీ సెక్రటరీ' సీహెచ్. ప్రియాంక డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుతో కలిసి పర్యటించారు. గురువారం సమగ్ర కుటుంబ సర్వేను ఆమె స్వయంగా పర్యవేక్షిస్తూ.. సర్వే తీరును నేరుగా కుటుంబాలను కలిసి వివరాలను సేకరించారు. సర్వే జరుగుతున్న తీరుపై అమె సంతృప్తి వ్యక్తం చేశారు.

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను గురువారం కమిషనర్ రామలింగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోడుప్పల్‌లో 40 వేల ఇళ్లకు స్టిక్కర్లు అంటించామని, 321 బ్లాక్‌లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్‌కు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేను ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని ఎన్యూమరేటర్లను కోరారు. ఎన్యూమరేటర్లు సర్వే చేసే విధానాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇంటి యజమానులు ఎన్యూమరేటర్లు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని కోరారు.


పరిశీలిస్తున్న కమిషనర్ రామలింగం

రూ.17 లక్షలతో అభివృద్ధి పనులు


సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత

గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో రూ.17 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యమన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఏఈ దివ్యజ్యోతి, నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్


స్పెషల్ డ్రైవ్‌లో జరిమానా విధిస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్

కుషాయిగూడ: కాలనీ, పరిసరాల అపరిశుభ్రతకు కారణమైన వారిపై చర్యలు తప్పవని కాప్రా సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ అన్నారు. శివసాయినగర్‌లో గురువారం శానిటరీ సిబ్బంది, సంక్షేమసంఘం ప్రతినిధులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్లపై చెత్త వేసేవారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్త వేయరాదన్నారు. నీటి ముందు భాగం శుభ్రం చేసుకునే క్రమంలో పైపులతో ఇష్టానుసారంగా నీటిని వినియోగించి రోడ్లపైకి వదిలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్షేమసంఘం ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, కొండగళ్ల అశోక్, నారా నర్సింహులు, బర్ల రాంచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, జవాన్‌రాజ్, ఎస్ఎఫ్ఏ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన ర్యాలీ


హెచ్‌బీకాలనీలో మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కుషాయిగూడ: ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలో లయన్స్ క్లబ్ రిషిత ఆసుపత్రుల సంయుక్తంగా మధుమేహంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ 320 హెచ్ గవర్నర్ ఎన్.మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆహార అలవాట్లు, ఒత్తిడితోనే మధుమేహం భారిన పడుతున్నారన్నారు. ఆరోగ్యం అలవాట్ల మార్పు, వ్యాయామంతో మధుమేహం భారి నుంచి రక్షించుకోవచ్చన్నారు. లయన్స్ ప్రతినిధులు రఘునాథ్‌రెడ్డి, నర్రా సుఖేందర్‌రెడ్డి, రమణ, విశ్వేశ్వరరావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో అదుపులో మధుమేహం..

మల్కాజిగిరి: మధుమేహవ్యాధి నివారణకు వ్యాయామం, ఆహార నియమాలు ఉపయోగపడుతాయని ప్రముఖ మధుమేహ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ప్రద్న్య కాంబ్లే అన్నారు. ప్రపంచ మధుమేహవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మీర్జాలగూడలోని నిర్మత హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ సెవెన్, రైడ్ ఫర్ 21 కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. డాక్టర్ ప్రద్న్య కాంబ్లే మాట్లాడుతూ.. హెచ్‌బీఏ1సి 7 ప్యారామీటర్, బీఎంఐ 21 కొనసాగిస్తే మధుమేహవ్యాధి భారిన పడకుండా ఉండటానికి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. సత్యనారాయణ, రైడర్స్ జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, శ్వేత , నాగభూషణం, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ ప్రద్న్య కాంబ్లే

బాలిక అదృశ్యం

ఉప్పల్: బాలిక అదృశ్యమైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ వెంకటరెడ్డినగర్ ప్రాంతానికి చెందిన వినోద్ ఆటో డ్రైవర్. కాగా ఆయన కుమార్తె (17) ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



అల్వాల్: అల్వాల్ రాంనగర్‌లోని సాయిబాబా దేవాలయం ఆవరణలో ఐ ల్యాండ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఐ ల్యాండ్ ఆసుపత్రి నిర్వాహకులు కృష్ణకాంత్, అరవింద్, అర్చకులు శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన



అల్వాల్: అల్వాల్ డివిజన్ ముత్యంరెడ్డినగర్‌లో గురువారం కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. కాలనీలోని పార్కును పరిశీలించి సుందరీకరణ పనులు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. పార్కుల్లో చిన్నారుల ఆట సామగ్రిని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంటలోని లాల్‌బహదూర్ శాస్త్రి సామాజిక భవనం వీధిలో భూగర్భడ్రైనేజీ, సీసీరోడ్డు వేయాలని కోరుతూ కాలనీవాసులు గురువారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ డ్రైనేజీ, సీసీరోడ్డు వేయిస్తామని కాలనీ వాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కుషాయిగూడ: కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన చర్లపల్లి డివిజన్, నాగర్జుననగర్ కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. బీఆర్ఎస్ నేత మహేష్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దు


స్థానికులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: కొంతమంది స్వలాభం కోసం అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు అడ్డుకున్నా పనులు జరిగి తీరుతాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. కొకూర్ భరత్‌నగర్ బస్తీలో రూ.68 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. కొంతమంది తమ స్వార్థం కోసం రోడ్డు పనులను నిలిపేయాలని ప్రయత్నించడంతో ఆగ్రహించిన భరత్‌నగర్‌వాసులు వారిని తరిమికొట్టి ఎమ్మెల్యేతో కలిసి పనులకు శంకుస్థాపన చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, ఆటంకాలు సృష్టిస్తే చరిత్రహీనులు అవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిల్లర రాజకీయాలు చేస్తే ఖచ్చితంగా ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. నాయకులు లక్ష్మణ్‌యాదవ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


న్యాయ సదస్సులో జిల్లా సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు

అల్వాల్: కోర్టుల్లో లాయర్లను పెట్టి ఫీజులు చెల్లించుకోలేని వారి కోసం ప్రవేశపెట్టిన లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయ సేవలను పొందాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్‌లోని ప్రైమరీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ స్టేట్ లీగల్ అథారిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లీగల్ అథారిటీ సర్వీసెస్ సభ్యులు సురేష్, సోషల్ వర్కర్ నిమ్మ అశోక్‌రెడ్డి, శేఖర్, ప్రభాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆలోచనలతో దేశాభివృద్ధి


నివాళులర్పిస్తున్న నెమలి అనిల్‌కుమార్

మల్లాపూర్: తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనల విధానంతోనే దేశాభివృద్ధి సాధ్యమైందని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ అన్నారు. మల్లాపూర్ నెహ్రూనగర్ చౌరస్తాలో మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు జోష్ విక్టర్ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, విగ్రహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ నేతలు రాఘవరెడ్డి, సీతారాంరెడ్డి, యాదగిరి, సుదర్శన్ ,రాజు, రాజేష్, కప్పర సాయిగౌడ్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

కాప్రా: పేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్‌రావు నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు రూ.26,08,500 చెక్కులు అందజేశారు. కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, బన్నాల గీత, నాయకులు సాయిజెన్‌శేఖర్, నాగేశ్వరరావు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

యూజీడీ పనులకు శంకుస్థాపన


గాంధీనగర్‌లో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి

కాప్రా: గాంధీనగర్‌లో రూ.20 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా మురుగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక కాలనీ వాసులకు త్వరలోనే సమస్య పరిష్కారం కానుంది. దీంతో సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ స్వర్ణరాజ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. జలమండలి డీజీఎం సతీష్, ఏఈ రోహిత్, స్థానికులు ఇంద్రయ్య, సత్యనారాయణ, సాయికృష్ణ, బాలయ్య, రాంచందర్, గిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

'వక్ఫ్‌బోర్డు భూముల కబ్జాకు అధికారులే కారణం'


ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: వక్ఫ్ భూములు కబ్జాకు గురి కావడానికి అధికారులే కారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వక్ఫ్‌బోర్డు సీఈవో ఆదేశాల మేరకు మల్కాజిగిరి సబ్‌రిజిస్ట్రార్ పరిధిలో 700 ఎకరాలు వక్ఫ్ బోర్డుకు సంబంధించినవేనని, ప్రకటించారని వాటిలో రిజిస్ట్రేషన్ చేయడం లేదన్నారు.

◆ దశాబ్దాలుగా పేద, మధ్యతరగతి ప్రజలు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని, ఈ నిర్ణయం వారిని ఆందోళనకు గురిచేస్తోందన్నారు. సుమారు 100 సర్వే నెంబర్లతో 70 కాలనీల్లో వేల సంఖ్యలో ప్రజలు నివసిస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా వారికి మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలిశానని త్వరలోనే సంబంధిత మంత్రి, అవసరమైతే ముఖ్యమంత్రిని కలుస్తానన్నారు. వక్ఫ్ భూముల పరిరక్షణకు తాము వ్యతిరేకం కాదని , కబ్జాదారులతో కుమ్మక్కై సరైన విధానాన్ని పాటించడం లేదన్నారు

◆ గెజిట్ నెంబర్6 (ఎ) తేది:9/2/1989 ప్రకారం వక్ఫ్‌బోర్డు జాబితాలో ఉన్న సర్వేనెంబర్లు 398, 399లో 20 ఎకరాలు తమవేనని అసలుదార్లు చెబుతున్నారని, ఆ భూమి రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న ఆ భూమిలో కబ్జాదారులు ఉంటే వక్ఫ్‌బోర్డు సీఈవో, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ అడిటర్, ముతవల్లి వక్ఫ్‌బోర్డు చట్టం సెక్షన్ 52ఏ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడంపై దుయ్యబట్టారు.

పరామర్శ

గౌతంనగర్: ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలై ఈసీఐఎల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మారెడ్డిని మల్కాజిగిరికి చెందిన కాంగ్రెస్ నేతలు బోనగిరి సురేష్‌యాదవ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.